

పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్లను స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఇఒ-2 కెఎస్ఆర్వి.అప్పారావు శుక్రవారం ఆవిష్కరించారు. గత సంవత్సర మోడల్ పేపర్ల నుంచి 2024 మార్చి నెలలో జరిగిన ఎస్-ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి పరీక్షలోనూ 60 నుంచి 80 మార్కులు యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్టు పేపర్ల నుంచే వచ్చాయని గుర్తు చేశారు. వీటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్వివి.రామారావు, శ్యాంసుందర్, నాయకులు శివరాజు, ఉమాకాంత్, నాగేంద్ర, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, రమాజానికి, ఆనందరావు, కాటంబాబు మణికంఠ, వీరవిష్ణు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో సాహిత్యం కీలకం

- మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబురాజు
- ఉత్సాహంగా సాగిన కవితాగోష్టి, ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సమాజం నిర్మాణంలో సాహిత్యం కీలక పాత్ర పోషిస్తుందని పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు అన్నారు. సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభ సందర్భంగా శుక్రవారం పెద్దాపురంలోని యాసలపు సూర్యారావు భవనంలో కవితా గోష్ఠిని నిర్వహించారు. ఈ సందర్భంగా 'ప్రతిధ్వని' పేరుతో రచించిన కవితా సంకలనం పుస్తకాన్ని కవులు, ప్రముఖులు ఆవిష్కరించారు.

సాహితీ స్రవంతి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జోశ్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన సభలో సూరిబాబురాజు మాట్లాడారు. సమాజం బాగు కోసం ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా కళలు, కవిత ద్వారా చెప్పిందే ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందన్నారు. ఇటువంటి కవితాగోష్ఠి కార్యక్రమాల వల్ల ప్రజలు చైతన్యవంతం అవుతారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అనేకమంది ఉద్యమించారన్నారు. ఇందులో సాహిత్యం కూడా కీలక భూమిక పోషించిందన్నారు. 'ప్రతిధ్వని' పుస్తకంలో కవితలు రచించిన కవులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. సాహితీ స్రవంతి భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా మహాసభ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.



కవితాగోష్టిలో మాట్లాడుతున్న ముఖ్యఅతిథి రాజా సూరిబాబురాజు, గీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

కృష్ణబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమానికి వందేళ్ళ పైబడిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిజం అనేది సోషలిజం యొక్క అత్యుత్తమ దశ అన్నారు. పీడితవర్గాల పక్షాన పోరాడటమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబు, సోమసుందర్, అద్దేపల్లి వంటి కవులు కార్మికుల, కర్షకుల, కష్టజీవుల పక్షాన నిలబడి కవిత్వం చెప్పారన్నారు. పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడి రాయాలనే ఆలోచనను శ్రీశ్రీ కవిత్వం రేకెత్తించిదన్నారు. ప్రతిధ్వని పేర కవితా సంపుటిని తీసుకురావడం గొప్పవిషయమన్నారు. ఇందులో మొత్తం 62 కవితలు వున్నాయన్నారు. సాహితీ స్రవంతి పెద్దాపురం పట్టణ కార్యదర్శి కె.శివ పుస్తక సమీక్ష నిర్వహించారు. పట్టణ గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం మాట్లాడుతూ కవులు, కళాకారులు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. సామాజిక చైతన్యానికి కవితే స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పిటి రవికుమార్, సలాది సాయి సత్యనారాయణ, పూడి శ్రీనివాసరావు, తిరగటి విజయరత్నం, డాక్టర్ కాపుగంటి కోటి, తలుపులు, చర్ల వెంకట సీతారామారావు, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, డి.క్రాంతికుమార్, యుటిఎఫ్ నాయకులు బి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డి.సత్యనారాయణ, డి.కృష్ణ, రొంగల వీర్రాజు, ఎం.రాంబాబు తదితరులు గేయాలను ఆలపించారు.

సుందరయ్య బాటలో నడవాలి

సిపిఎం సీనియర్ నాయకులు ప్రకాష్

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో కార్యకర్తలు ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు సాగాలని సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ అన్నారు. సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభల సందర్భంగా స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ఏర్పాటుచేసిన సుందరయ్య జీవిత, ఉద్యమ ఫోటోల ఎగ్జిబిషన్ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సుందరయ్య ప్రజా ఉద్యమాలే ఊపిరిగా చేసుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నిత్యం ప్రజల కోసమే తపిస్తూ సమసమాజ స్థాపన పోరాటాల బాటలో ఆయన ముందుకు సాగారన్నారు. సుందరయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబిరాణి మాట్లాడుతూ సుందరయ్య కమ్యూనిస్టులకే కాకుండా ప్రజాప్రతినిధులు అందరికీ ఆదర్శంగా తన జీవితాన్ని గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ



ఫొటో ఎగ్జిబిషన్ను ప్రారంభిస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు ప్రకాష్

సభ్యులు కరణం ప్రసాదరావు, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు, కేదారి నాగు, సిరపరపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, గరగపాటి పెంటయ్య, నెక్కల నరసింహమూర్తి, కూనిరెడ్డి నరసింహమూర్తి, రొంగల సుబ్బలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, డి.సత్యనారాయణ, ఎం.రాంబాబు, డి.కృష్ణ ఉద్యమ గీతాలు ఆలపించారు.

నేడు బహిరంగ సభ

హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పెద్దాపురం ఆంజనేయ స్వామి గుడి సెంటర్లో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడతారు. అంతకంటే ముందు మున్సిపల్ సెంటర్ నుంచి నాగేశ్వరరావు వీధి, మరిడమ్మ గుడి సెంటర్, పాత బస్టాండ్, దర్గా సెంటర్, వెంకటేశ్వర స్వామి టెంపుల్ సెంటర్ల మీదుగా ప్రదర్శన జరగనుంది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం భవనంలో సీతారాం ఏచూరి నగర్లో ప్రతినిధుల సభ జరగనుంది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు హాజరుకానున్నారు.



కానూరులో నిరసన తెలుపుతున్న వైద్య ఉద్యోగులు

హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి

పిహెచ్సిల వద్ద వైద్య ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - పెరవలి, నల్లజర్ల

తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని కానూరు పిహెచ్సి, నల్లజర్ల పిహెచ్సి ఆవరణల్లో వైద్యఉద్యోగులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్లు కావాలి, పిహెచ్సిలకు రావాలి అంటూ నినదించారు. ఆంధ్రప్రదేశ్ పిహెచ్సి డాక్టర్స్ అసోసియేషన్ వీరికి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కోవిడ్ సమయంలో హెల్త్ అసిస్టెంట్లు ప్రాణాలకు తెగించి సేవలందించారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు తక్షణ సేవలు అందించడంలో, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమల్లో హెల్త్ అసిస్టెంట్ల పాత్ర కీలకమన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసమే కాకుండా అందరికీ ఆరోగ్యాన్ని అందించే ప్రాథమిక వైద్యాలయాల్లో అన్ని విధాల సహాయకులుగా హెల్త్ అసిస్టెంట్లు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో ఆరోగ్య రంగానికి వారే మూలస్తంభాలన్నారు. వారిని ఉన్న పళంగా తొలగించడం తగదన్నారు. 22 ఏళ్ల పాటు సర్వీసు చేసిన వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. తక్షణమే ప్రభుత్వం కలగజేసుకుని తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను భేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హేమరాజ్, పి.తేజశ్రీ, జయమణి, సూపర్వైజర్ సత్యేంద్ర కుమార్, విజయలక్ష్మి, నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. నల్ల జర్లలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా అందరి బాధ్యత : ఎస్ఇ తిలక్కుమార్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్



బహుమతులు అందిస్తున్న ఎస్ఇ తిలక్కుమార్

విద్యుత్ను ఆదా చేయడం అందరి బాధ్యత అని, ఇది చాలా అవసరమని, అది భవిష్యత్ తరాలకు మంచిదని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ కె.తిలక్కుమార్ అన్నారు. శుక్రవారం జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ను పొదుపుగా ఉపయోగించడం వల్ల ఎక్కువ కాలం ఉపయోగించుకోవచ్చన్నారు. విద్యుత్ పొదుపులో భాగంగా ఎనర్జీ ఎఫిసియెంట్ పరికరాల ఆవశ్యకతను వివరించారు. అందరు 5స్టార్ రేటెడ్ విద్యుత్ పరికరాలను వినియోగించాలన్నారు. అవసరం లేనప్పుడు ఫ్యాన్, లైట్స్ ఆఫ్ చేయాలన్నారు. ఈ నెల 18న విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇఇ నక్కపల్లి శామ్యూల్, డిఇఇలు ఒ.చిన్నమాల్యాద్రి, డి.శ్రీనివాస్, ఎఇలు, జెఇలు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టులో శిక్షణ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని గుమ్మళ్లదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన అస్సాగో కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టులో శిక్షణను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కంపెనీ ఇడి జి.వెంకటేశ్వరరావు, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ విక.శుక్ల, హెచ్ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, హెచ్ఆర్ రమేష్ పాల్గొన్నారు. గుమ్మళ్లదొడ్డి, బావాజీపేట, వెదురుపాక, జగన్కాలనీ, అచ్యుతాపురం గ్రామాలకు చెందిన 120 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల జీవనాభివృద్ధికి ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. చదువుకున్న మహిళలకు అస్సాగో కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అలిన్ మళ్ల, ఎఎస్ఒ భవానిశంకర్, కంపెనీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ను ధరించాలని ఉండ్రాజవరం ఎస్ఐ జి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పాలంగిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్లో ఆయన వాహన చోదకులకు పలు సూచనలు చేశారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. చిన్నారులకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్సి ఎం.రామకృష్ణ, కానిస్టేబుళ్లు ఎం.ముత్యాలరావు, వి.త్రినాథ్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

విద్యార్థులందరూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుకలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా, అనుబంధ శాఖల జిల్లా, డివిజన్, మండలం స్థాయి అధికారులతో విద్యా శాఖ ప్రగతి లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పరచడం, నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలన్నారు. బోధన విషయంలో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులు, అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి రోజూ ఆయా మండలం విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులను పర్యవేక్షించి హాజరు పక్కాగా నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సమయానికి 5 నిమిషాలు ముందుగానే ఉండాలన్నారు. స్టూడెంట్స్ ఆధార్ అప్డేషన్, పాఠశాలల పర్యవేక్షణ, టీచర్స్, స్టూడెంట్స్ హాజరు, ఎఫ్1, ఎఫ్ 2, మార్క్ అప్డేషన్, మధ్యాహ్నం భోజనం పథకం వంటి అంశాలపై సమీక్షించారు. ప్రతి 15 రోజులకు ఒక సారి విద్యా ప్రగతిపై సమీక్షలు నిర్వహిస్తామన్నారు. లక్ష్య సాధనలో వెనుకబడినవారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఆగష్టు నుంచి ఇప్పటి వరకు పారామీటర్లు వారి ప్రగతి నివేదికలు సమర్పించాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు లో శుభ్రత కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిసి కెమెరాలు, వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు స్కూలు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షిస్తామన్నారు.

జిల్లా విద్యా శాఖ అధికారి కె.వాసుదేవరావు మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలను సాధించే దిశగా 100 రోజులు అదనపు తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు సబ్జెక్టులు వారీగా విద్యా బోధన చేయాలనఆనరు. దీనికి అనుగుణంగా ఇప్పటికే ఉపాధ్యాయులకు లక్ష్యాలను ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో డిఎల్డిఒ పి.వీణాదేవి, సమగ్ర శిక్ష అధికారి ఎస్.సుభాషిణి, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐఒ ఎన్ఎస్విఎల్.నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్సిసిలను సమగ్రంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి -గోకవరం

ల్యాండ్ సీలింగ్ కేసులకు సంబంధించిన అర్జీలను తగిన జాగ్రత్తలు తీసుకోని సమగ్రంగా పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తీసుకొని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ గ్రామ రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. డిసెంబర్ 12 నుంచి జనవరి 8వరకూ ఇవి జరుగుతాయన్నారు. మండల స్థాయిలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సూచనలు అనుసరించి రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఆయా గ్రామాల్లో సదస్సులు నిర్వహించే సమయంలో రెవెన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. భూ సంబంధిత రికార్డులను దగ్గర ఉంచుకోవాలన్నారు. గోకవరం తహశీల్దార్ ఎంవి.సాయిప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు 20 మంది అర్జీలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్సిసి ఎస్డిసిఎస్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్లు, పలు శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి చిన్నకుమార్రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులకు ఆదేశాలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

సమస్యల పరిష్కారానికి ఎపిఎన్జిఒ కృషి

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎపి ఎన్జిఒ ఎప్పుడూ కృషి చేస్తుందని తాలూగా అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. ఉద్యోగులు సభ్యత్వం తీసుకుని సంఘం అభివృద్ధికి మరింత కషి చేయాలన్నారు. శుక్రవారం గోపాలపురం పంచాయతీ కార్యాలయంలో ఎపిఎన్జిఒ సాధారణ కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై మాట్లాడే సత్తా ఉన్న ఏకైక సంఘం ఏదైనా ఉంది అంటే అది ఎపిఎన్జిఒ మాత్రమే అన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ వెంకటరమణ, విమెన్ వింగ్ చైర్మన్ జివి.లక్ష్మి, వీర్రాజు, పంచాయితీ సెక్రటరీ అనురాధ పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధి ప్రాంతం సందర్శన

ప్రజాశక్తి- కడియం

మండలంలోని వేమగిరిలో పర్యాటక అభివృద్ధికి కేటాయించిన ప్రాంతాన్ని రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి శుక్రవారం సందర్శించారు. స్థానిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం భవిష్యత్తులో పర్యాటక కార్యక్రమాల కోసం ప్రాంత సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఈ సందర్శన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, ఎంపిడిఒ కె.రమేష్, తహశీల్దార్ కె.పోసిబాబు, జిల్లా ఉద్యానవన అధికారి దుర్గేష్, ఇరిగేషన్ అధికారి శ్రీరామకష్ణ, పంచాయతీ కార్యదర్శి రూప్చంద్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ను కలిసిన సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - బిక్కవోలు

బలభద్రపురం నీటి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారెడ్డి, నీటి సంఘం సభ్యులు శుక్రవారం ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టిన ఎంఎల్ఎకి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షుడు, సభ్యులను ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బలబద్రపురం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - నల్లజర్ల

సిఎం సహాయ నిధి చెక్కులను ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం రూ.7,56,673 విలువైన చెక్కులను ఏడుగురు బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుమర్తి రతీష్, కొటారు గాంధీ, కూచిపూడి ఉదయభాస్కరరావు, షేక్ మీరాసాహెబ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

సత్యసాయి గురుకులంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్లోని శ్రీ సత్యసాయి గురుకులం పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్యామ్సుందర్ మాట్లాడారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. ఏసుక్రీస్తు ప్రేమనే ఆయుధంగా చేసుకుని విజయాన్ని సాధించాలని తెలియజేశారన్నారు. అలాగే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 'అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు' అనే సందేశాన్ని ఆచరించి చూపించారన్నారు. ప్రిన్సిపల్ కె.గుర్రయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో మతాలకతీతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుకులం కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల పదాధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అమిత్షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళితులు

అమిత్షా దిష్టి బొమ్మ దహనం

ప్రజాశక్తి- కడియం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్పై పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి అమిత్షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పొట్టిలంక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం, జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అమిత్ షా చిత్రంపై చెప్పులతో కొట్టి, చిత్రపటాన్ని దహనం చేశారు. అమిత్షాను వెంటనే పదవి నుంచి తప్పించాలని నినదించారు. ఈ సందర్భంగా ఆర్పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్నరాజు మాట్లాడారు. సామాజిక విప్లవ యోధుడు, మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని అన్నారు. భారత దేశంలో అట్టడగు వర్గాలకు, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి ఆయన ప్రతిబింబం అన్నారు. అటువంటి మహనీయుని గురించి తప్పుగా మాట్లాడటం అమిత్ షాకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో కోనాల లాజర్, నక్కా చంటిబాబు, కప్పల భాస్కర్, జల్లి రాజు, అంబటి రాజారత్నం, రాయుడు ప్రసాద్, నక్కా రత్నరాజు, పౌల్ రాజు, పాముల శివ, కోనాల ప్రేమ్, జక్కుల నాని తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నాగేశ్వరరావు

బిఎంపిల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంకలో బిఎస్ఎస్వి.ప్రసాద్, పి.రాజకుమార్, రహీం ఆధ్వర్యంలో మండల బిఎంపి వైద్యుల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఎంపి అధ్యక్షులు లంక సత్యనారాయణ, కొమ్మ శ్రీనివాస్, గౌరీష్ బాబు, పక్కుర్తి సత్యనారాయణ, కన్నబత్తుల శ్రీనివాస్, ఇమామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం డెల్టా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, ఆన్కాలజిస్ట్ డాక్టర్ ఫణింద్ర మాట్లాడారు. గుండెపోటు, గ్యాస్ నొప్పికి మధ్యగల వ్యత్యాసం గురించి వివరించారు. బ్రెస్ట్ కేన్సర్, లంగ్స్ కేన్సర్, త్రోట్ క్యాన్సర్కు సంబంధించిన చికిత్స విధానాలను వివరించారు. అనంతరం ప్రముఖ వైద్యులు నాగేశ్వరరావు, ఫణీంద్రలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. నేలటూరు పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. పలువురి అర్జీలను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మెరికమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు నాదెల శ్రీరామ్‌చౌదరి, ఆర్ హరిబాబు, కె.సతీష్, డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉండ్రాజవరం : రెవెన్యూ సదస్సుల్లో దీర్ఘ సమస్యలకు తక్షణ పరిష్కారాలు లభిస్తాయని డిప్యూటీ తహశీల్దార్ ఎ.కనకదుర్గ తెలిపారు. మండలంలోని వడ్లూరు, చివటం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ అడంగల్‌లో పేరు తప్పుగా నమోదైన సమస్యను వెంటనే పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు ఈడుపుగంటి సత్యనారాయణ, రఘు మండ తేజశ్రీ, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ ఎంటివి.రమణ, మండల సర్వేయర్ జి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి జివివి.సత్యనారాయణ, విఆర్ఒ డి.సోమిరెడ్డి సర్వేయర్లు పాల్గొన్నారు.

కోరుకొండ : మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు రాజమహేంద్రవరం ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకూ 534 అర్జీలు వచ్చాయన్నారు. సదస్సుల్లో వచ్చిన అర్జీలను పిజిఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుస్వాగతం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం : రెవెన్యూ సదస్సుల నిర్వహణలో సమయ పాలన పాటించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాటవరం రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సుల్లో అర్జీలను మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో 14 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అర్జీలను 33 రోజుల్లో పరిష్కారం చేయాల్సి ఉందన్నారు. ఈ సదస్సులో తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

భూపతిపాలెం పాఠశాలను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని భూపతిపాలెం గురుకుల పాఠశాలను కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం సందర్శించారు. ఆమెతో పాటు టిడిపి కాకినా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు జ్యోతుల నవీన్‌కుమార్ మొక్కను అందించి పాఠశాలలో మౌలిక వసతుల కోసం వివరించారు. గురుకుల పాఠశాలకు జూనియర్ కళాశాల అర్హత కల్పించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కలెక్టర్ ప్రశాంతి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యుత్ సంబంధిత సమస్యలను విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. డార్మెటరీలో సదుపాయాల కొరత ఉందని, పాఠశాల ఆవరణలో సిమెంట్ రోడ్లు వేయాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకులంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి నలుగురితో ఒక కమిటీని వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గళ్ల రామచంద్రరావు, వైస్ చైర్మన్ రాజీవ్, మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు భరత్ కుమార్, సర్పంచ్ వెంకటరావు తదితరులున్నారు.



పాఠశాలను సందర్శిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

చైల్డ్ సైకాలజీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పీజీ డిప్లమా కోర్సును సద్వినియోగం చేసుకోవాలని వీసి వై.శ్రీనివాసరావు తెలిపారు. యూనివర్సిటీలో కోర్సు బ్రోచర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ డిప్లమోకు సంబంధించి ఇప్పటి వరకు రెండు బ్యాచ్‌లు విజయవంతంగా పూర్తి అయ్యాయన్నారు. మూడో బ్యాచ్ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఏడాది కాలపరిమితితో 40 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిర్వహణలో ఈ కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ డిప్లొమా కోర్సుకు ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు జనవరి 20లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 22న కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 92462 87989 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.సుధాకర్, ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.విజయనిర్మల, అకాడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య కెవి.స్వామి, కోర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నక్కిన నారాయణ, డాక్టర్ పడాల రాజశేఖర్, డాక్టర్ సిహెచ్. భవాని పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి శ్రీనివాసరావు



చీరలు అందజేస్తున్న పాండు

'అగాపే' ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం డ్రైవర్స్ కాలనీలో అగాపే ప్రేయర్ హౌస్ ప్రార్థనా మందిర ఆవరణలో క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ డాక్టర్.బి.రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశం ఇచ్చారు. అగాపే ప్రేయర్ హౌస్ పాస్టర్ సిస్టర్ ఎం.సునీత మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరనీయమన్నారు. అనంతరం పేదలకు విలేకరి పాండుకుమార్ చీరలు, దుప్పట్లు అందించారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ భారతి ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, జడ్‌పిటిసి సభ్యులు చల్లమళ్ల వెంకటలక్ష్మి, విస్తారణాధికారి కెవిఎస్ఎస్ఎస్.మూర్తి, ఎపిఒ కె.నాగశేషవేణి, ఎంఒటిలు ఆర్.సుజాత, కె.స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోత్సాహం

ప్రజాశక్తి -దేవరపల్లి

క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటూ మానసిక ఉత్సాహం కలుగుతుందని యర్నగూడెం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ డైరెక్టర్ ఆశిష్‌గొయంకా అన్నారు. గ్రామంలోని హైస్కూల్ ప్రాంగణంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కార్మికుల క్రీడాపోటీలు నిర్వహించారు. టాస్ వేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. కార్మికులతో కలసి క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్మికుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, వారిలోని ప్రతిభ వెలికి తీసి ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. హైస్కూల్, జూనియర్ కళాశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రిసోర్స్ హెడ్ హనుమాన్, జనరల్ మేనేజర్లు విజయప్రసాద్, కరుటూరి రామకృష్ణ, హెచ్ఆర్ గాయత్రి, మేనేజర్లు శివరామకృష్ణ, గణేష్, ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ముగిసిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి-పిఠాపురం

స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 8వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో బాక్సింగ్ మెన్ ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖపట్నం ప్రథమ స్థానంలో నిలవగా రెండో స్థానంలో శ్రీకాకుళం జిల్లా నిలిచింది. ఈ పోటీల్లో వై.ప్రవీణ్(విశాఖ), సిహెచ్.జ్ఞానేశ్వరరావు (శ్రీకాకుళం), పి.అప్పలరాజు (శ్రీకాకుళం), జె.భానుప్రకాష్ (విశాఖ), ఎం.అంజనీ కుమార్(విశాఖ), ఎస్‌కె.రెహ్మాన్(విశాఖ), ఎస్.సాయి తేజ(విశాఖ), వై.శ్రీధర్ (పశ్చిమ గోదావరి), ఎల్.సాయి వెంకట్ (పశ్చిమ గోదావరి), ఆర్.హేమంత్ కుమార్ (శ్రీకాకుళం) 10 మంది బాక్సర్లు స్వర్ణ పతకాలు సాధించారు. స్వర్ణ పతకాలు సాధించిన పదిమంది బాక్సర్స్ జనవరి 6 నుండి 14వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి మెన్ బాక్సింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొంటారని పోటీల నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. మరో పది మంది క్రీడాకారులు వెండి పతకాలు, 20 మంది కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ, డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ కుమార్, ద్రోణాచార్య అవార్డు డాక్టర్ ఐ వెంకటేశ్వరరావు, ఎపి బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ బిఎ.లక్ష్మణ్ దేవ్ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాయుడు శ్రీనివాసరావు, అల్లవరపు నగేష్, కేతవరపు సత్య యేసు కృష్ణ, ఆర్‌బిహెచ్ఆర్ హైస్కూల్ వైస్ చైర్మన్ సూర్యవతి, బల్ల నవీన్, వంశీ, సాయి, అఖిల్, కె.చిన్నబ్బాయి, జె.ప్రసాదరావు, పవన్ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ



ట్రాక్టర్లపై ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు

దళితుల సొసైటీ భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి - సీతానగరం

ముగ్గళ్లలోని దళితుల సొసైటీ భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నారు.. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సచివాలయాలు ఇచ్చిన అనుమతులతో లబ్దిదారులు ఇసుకను రవాణా చేసుకోవాలి. కాని ముగ్గళ్ల ఇసుక ర్యాంపులో దళితులకు చెందిన సొసైటీ భూముల నుంచి కొంత మంది అక్రమార్కులు ఇసుకను తరలిం చేస్తున్నారు. దీనిపై దళితులు ఆందోళన చెందుతున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని మైన్స్ అధికారులు స్పష్టం చేస్తున్నా దీనికి అడ్డుకట్ట పడట్లేదు. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇసుక ర్యాంపుల వద్ద పహారా కాస్తున్నారని మైన్స్ అధికారులు చెబుతున్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.సునీత తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ డి.సునీత అధ్యక్షతన జాతీయ వినియోగదారుల హక్కులపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కులైన భద్రత హక్కు, అవగాహన హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు, పరిష్కరించుకునే హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకూ విధిగా బిల్లు తీసుకోవాలన్నారు. బిల్లుతో కూడిన క్రయవిక్రయాలు చేయడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధిలో పాత్ర పోషించినట్లు అవుతుందన్నారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు ఆథరైజ్డ్ వ్యక్తుల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, వినియోగదారులకి స్వచ్ఛమైన కల్తీ లేని వస్తువులు పొందే హక్కు ఉంటుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ప్రయాగమూర్తి మాట్లాడుతూ వాణిజ్య ప్రకటనల ద్వారా వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తే రూ.పది లక్షల జరిమానా, రెండేళ్ల జైలు, రెండోసారి నేరం రుజువైతే రూ.50 లక్షల జరిమానా, జైలు విధించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి.రామారావు, డాక్టర్ కె.బంగార్రాజు, కె.సురేష్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఎస్‌కె.మదీనా, శ్రీలక్ష్మి, సిహెచ్.పుష్ప, కుమారి మేరీ రోజలీనా విద్యార్థులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సునీత

జెఎన్‌టియుకె వాలీబాల్ జట్టుకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థి వరుణ్ సందేశ్ జెఎన్‌టియుకె వాలీబాల్ మెన్ టీముకు ఎంపికైనట్లు సంబంధిత అధికారుల నుంచి ఉత్తర్వులు అందినట్లు ప్రిన్సిపల్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. కేరళలో నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో పాల్గొనే ఈ టీములో విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమని డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ అన్నారు. మంచి ప్రదర్శన కనబరిచి విజేతగా టీము నిలవాలని కోరారు.

నేరాలు ఘోరాలు

80 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. అచ్చియ్యపాలెం గ్రామ శివారులో 80 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. తయారీకి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

దాడి చేసిన ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గంజాయి మత్తులో ఇద్దరిపై దాడి చేసిన ఇద్దరిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మద్యం సుబ్రహ్మణ్యం గంజాయి, మద్యం మత్తులో స్నేహితుడు పదగొట్టగా సూరంపేటకు చెందిన అక్కిరెడ్డి వీరబాబు ప్రశ్నించడంతో సుబ్రహ్మణ్యం ఒక్కసారిగా చిన్న కత్తితో అతడిపై దాడి చేశాడు. సుబ్రహ్మణ్యం స్నేహితుడు ఓగిరెంటి మురారి వచ్చి బీర్ బాటిల్‌తో గాయపరిచాడు. దళిత పేటకు చెందిన గంధం నాగేశ్వరరావు వారిని నిలువరించడానికి వెళ్లగా ఆయనపై కూడా దాడి చేశారని పోలీసులు తెలిపారు.

పురుగు మందు తాగిన విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

పురుగు మందు తాగిన రమణక్కపేటకు చెందిన విద్యార్థిని కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. చదువుపై శ్రద్ధ చూపాలని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన పదో తరగతి విద్యార్థిని చింతపల్లి నైపుణ్య పురుగు మందు తాగింది. దీంతో వైద్యం నిమిత్తం హుటాహుటిన కాకినాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నరేంద్రపట్నంలో నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. రాయభూపాలపట్నంలో నిర్వహించిన దాడుల్లో ఒక మహిళ నుంచి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరంలో ఒక బంగారం షాపులో ఓనర్‌పై దాడి చేసి చోరీకి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్టు అన్నవరం పోలీసులు తెలిపారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో ఉన్న శ్రీజీవన జ్యుయలర్స్ షాపులోకి యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజు, ఉద్దగిరి అఖిల్ వెళ్లారు. షాపు షట్టర్ మూసి షాపులో ఉన్న ఓనర్ భార్యను, అతని బంధువును సుత్తితో నెత్తి మీద తీవ్రంగా కొట్టి గాయపరిచారు. షాపులో కేజీన్నర బంగారు ఆభరణాలు చోరీ చేసి పారిపోతుండగా స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అఖిల్ అనే యువకుడు కొత్తపల్లి సచివాలయంలో సర్వేయర్ ఉద్యోగం చేసినట్టు చెప్పారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ హరిబాబు తెలిపారు

బైకుల చోరీపై ఫిర్యాదులు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో బైకులు చోరీకి గురవ్వడంపై శుక్రవారం పోలీసులకు మూడు ఫిర్యాదులు వచ్చాయి. బొబ్బిలంక గ్రామానికి చెందిన గొంతు రాజు ఇంటి వద్ద పార్కింగ్ చేసిన హీరో హోండా బైకు, ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేష్ ఇంటి వద్ద పార్కింగ్ చేసిన బైకు, మిర్తిపాడు గ్రామానికి చెందిన పోతిరెడ్డి వినాయకరావు ఇంటి వద్ద పార్కింగ్ చేసిన బైకు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు.

మట్టి తరలిస్తున్న లారీలు సీజ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలం లోని లంక గ్రామాలైన కేదార్లంక ప్రాంతంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టితో వెళుతున్న లారీలను పట్టుకొని శుక్రవారం అంగర పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.రవికుమార్ మాట్లాడుతూ ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను విఆర్ఒ బుజ్జిబాబు, అంగర పోలీస్ సిబ్బంది పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారను. వీటిని మైన్స్ అధికారులకు స్వాధీనం చేసినట్లు ఎస్ ఐ రవికుమార్ తెలిపారు.

కోళ్ల ఫారంపై విద్యుత్ శాఖ అధికారులు దాడులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు గ్రామంలో కొరుప్రోలు వెంకటేశ్వరరావు చెందిన కోళ్ల ఫారాలపై శుక్రవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళి, అసిస్టెంట్ ఇంజినీర్ భరత్ ఈ దాడుల్లో పాల్గొన్నారు . ఎన్ని నెలల నుండి విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్నారన్న విషయంపై రెండు రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని వారు పేర్కొన్నారు

ఘనంగా సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - నిడదవోలు

హేరల్డ్స్ ఆఫ్ గుడ్ న్యూస్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ఫాదర్ పచ్చిగోళ్ల అదృష్టరాజు ఆధ్వర్యంలో సెయింట్ జాన్స్ బోర్డింగ్‌లో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు. ఫాదర్ అదృష్టరాజు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ముఖ్యఅతిథిగా టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పేదలకు, వితంతువులకు దుప్పట్లు, స్వీట్లు పంచారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎల్లే బుజ్జిబాబు, లీగల్ అడ్వయిజర్ స్వర్ణముఖి, మ్యారేజ్ మీడియేటర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ బైపే రాజేశ్వరరావు, యేలేటి సుందరం తదితరులు హాజరయ్యారు.

శక్తి వనరుల పరిరక్షణ వారోత్సవాలు ప్రారంభం

రాజమహేంద్రవరం : ఆర్ట్స్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శక్తి వనరుల పరిరక్షణ వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతకలు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగ అధిపతి సిహెచ్.కోమలలక్ష్మి, ఇతర భౌతిక శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల నిరసన

ప్రజాశక్తి - యానాం

కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో అంబేద్కర్‌ను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నిరసన, శాంతియుత ర్యాలీ చేపట్టారు. తొలుత స్థానిక పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేపట్టారు. అనంతరం ర్యాలీ చేపట్టి స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామికి వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రాన్ని కేంద్ర హోమ్ శాఖ కార్యాలయానికి చేరవేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాని దినేష్, మల్లాడి సత్తిబాబు పాల్గొన్నారు.